# మంచు తెర

★

కథానిక

★

శ్రీ
మల్లాది సూరిబాబు

మావూరి రాములవారి గుడి వెనకాల పూల తోటలో పట్టపగలే దయ్యాలు తిరుగాడు తాయని వూళ్ళో జనాభాయావత్తూ ప్రతి ఒక్కడూ స్వయంగా వెళ్ళి చూచి వచ్చినంత ఖచ్చితంగా ఒకళ్ళకు తెలియకుండా ఒకళ్ళు చెప్పడం మొదలు పెట్టారు. అందరిమాటా ఎల్లావున్నా అవుల మాలక్ష్మికి కనబడ్డ వాడు మాత్రం దయ్యం అనడానికి వీలులేదు. వాడు రూపాయికి పదహారు అణాలు బ్రహ్మరాక్షసి అని అది వూరంతా చెప్పివేసింది. ఊళ్ళో వాళ్ళు కాదనలేదు. బ్రహ్మరాక్షసి అనగానే అది ఎవరో మావూళ్ళోవాళ్ళకు వెంటనే అర్థమయింది. మునసబు నాయుడు కొడుకు ధర్మయ్య యమధర్మరాజు సవితి తమ్ముడంటే కాదని అనేవాళ్ళు ఎవరూ లేరు. అంతే కాదు మునసబు నాయుడు కూడా వాళ్ళ పక్షనే బుచ్చయ్యకు మనవు ఏర్పాటయిం అవుల మాలక్ష్మి అంటే మునసబు నాయుడి కొడుక్కి వల్లమాలిన వ్యామోహం అది కంటబడితేనే కబళించి వేద్దామన్నంత ఆకలి అని అంతా అంటారు.

ఆ రోజున అన్నీ అలానే వొనగూడినాయి. మనం ఎన్నిసార్లు అడిగినా చెప్పదు కాని, మిట్టమధ్యాహ్నం ఊరికి దూరంగా వున్న చిట్టడివికి మాలక్ష్మి వెళ్ళవలసిన పనేమిటి? అదేవేళకు ఎవరో చెప్పినట్టుగా మునసబు నాయుడు కొడుకుకూడా అక్కడకు రావలసిన కారణం ఏమిటో అది యీనాటికీ ఎవరికి తెలియదు. చక్కగా తలదువ్వి పువ్వులు పెట్టుకుని యింట్లోంచి బయటకు వెళ్ళిన మాలక్ష్మి జుట్టంతా రేగిపోయి బట్టలు చుట్టి కొట్టుకుని పోయి ఏడుస్తూ యింటికి తిరిగివచ్చేసరికి, చెప్పకుండానే దానికథ వూళ్ళో వాళ్ళందరికీ అర్థమయింది. ఏడీ? మునసబు నాయుడి కొడుకు? వాణ్ణి చంపుతాం నరుకుతాం అంటూ బాకులు బరిసెలు పుచ్చుకుని ఊళ్ళో అశేష జనం గుడివెనకాల చిట్టడవికి పరుగెత్తుకుంటూ వెళ్ళారు.

చిట్టడివి అంతా ఆకు ఆకునా తీగ తీగ సందునా మూమ్మూరు గాలించివేశారు. మునసబు నాయుడికొడుకు ఏమైయ్యాడో ఎవరికి పత్తాలేదు

ఇంత జరిగినా బుచ్చయ్య మాలక్ష్మితో మనువుకు ఒప్పుకునే వున్నాడు. ఒప్పుకోనివల్లా అవుల మాలక్ష్మి!!

ఆ రోజునుంచి అందరికి దాన్ని చూస్తే భయమే. ధర్మయ్య ఏమయ్యాడని బుచ్చయ్య మునసబు నాయుడిని తరిచి అడిగాడు. ఆయన చెప్పిన సమాధానం "నాకు ఏమీ తెలియదు"

ఈ రభస జరిగిన పక్షం లోపలే మునసబు గారి పాడియావులు అర్థరాత్రివేళ ఎవరో తోలుకు పోవడం, గడ్డివాములు అగ్నిపాలవడం మొ॥ ఇవి బుచ్చిగాడి పనే నని ఊళ్ళో వాళ్ళంతా గట్టిగా నమ్మారు. వాడి దురంతం అరికట్టడానికి మంచి బందోబస్తు చెయ్యమని మునసబు నాయుడితో గట్టిగానే చెప్పారు. ఆయన సౌమ్యంగానే 'మీకేం ఫరవాలేదు.' అని అన్నాడు. 'ఇవ్వాళ మీ సొమ్ము అయింది రేపు మా సొమ్ము నష్టం కాదని ఏమిటి నమ్మకం?' అని రెట్టించి అడిగారు.

'వాడు మీ జోలికి రాడు' అని శాంతంగా అన్నాడు.

బుచ్చిగాడు ఆ వూళ్ళోనే పిచ్చిగా తిరుగుతున్నాడు. వాడి పరిస్థితి ధోరణి చూస్తే వాడి కంటికి మా వూళ్ళో ప్రతివాడు మునసబు నాయుడు కొడుకులాగానే కనిపిస్తున్నాడేమోనని మాకు భయంవేసేది. వాడు ఏ పొరపాటు చెయ్యలేదు. ఎవరికీ ఏ హాని చెయ్యలేదు కాని అన్నింటికంటె విడ్డూరం ఏమిటంటే యీ గొడవా, యీ గందరగోళం జరిగిన రెండు నెలలకే మాలక్ష్మి మావూరు నుంచి మాయం కావడం!! దేశమంతా మళ్ళీ గాలించి వేశాం నూతులు గోతులు వెదికాం.

బుచ్చయ్యని ఒకటికి పదిసార్లు అడిగాం. వాడు చెప్పిన సమాధానం ఒకటే.

'నాది వట్టి మురసష్టపు జాతకం. చినబాబు'

ఇహ చెయ్యవలసినపల్లా, మాకు ఒకటే కనిపించింది. పోలీసు రిపోర్టు యివ్వడం, పేపర్లో వేయించడం. వీటి పరిణామాలు ఎల్లా వుంటాయో మాకు తెలుసు కనుక ఆపని చెయ్యకుండా వూరుకున్నాం.

కనబడని మనిషి మాకు వీపువుకుందని పోలీసులు అడుగుతారు దానికి సమాధానం ఏమిటి!

అందరికి బంగారులాగా కనిపించే అవుల మాలక్ష్మికి నాఅనే వాళ్ళు ఎవరైనా వుండా

అంటే వివాహం అయిన తరువాత భర్త ఒకడే. పెళ్ళి యింకా కాలేదు కాబట్టి దానికి ఎవరు బంధువులు లేరు.

మళ్ళీ దేశమంతా గాలించి వేశాం. మా లక్ష్మి కనిపించలేదు. ఏమై పోయిందోనని దిగులుపట్టేం. పట్టణంలో కోర్టు సాక్ష్యానికి వెళ్ళిన రామకోటయ్య మా అందరికి చల్లటి వార్త చెప్పాడు. పట్టణంలో వాడికి మా లక్ష్మి కనిపించిందిట. ఆ మాట వినగానే ఆ బాల గోపాలం అంతా ఎనుగెక్కినంత సంబరపడ్డాం.

కాని ఆ సంబరం అట్టేసేపు నిలవలేదు. రామకోటయ్య చెప్పిన రెండో వాక్యం వినగానే మా అందరి నరనాడులు కృంగిపోయాయి. మునసబు నాయుడు కొడుకు ధర్మయ్య ఆవుల మా లక్ష్మి పట్టణంలో ఒక యింట్లో కాపురం పెట్టాడట. ఇంతకంటే మా అందరికి అవమానం ఏం కావాలి? మళ్ళీ ఒక్కమ్మడి ఊళ్ళో జనమంతా బాకులు బరిసెలు పుచ్చుకు బయలుదేరేవాళ్ళే, కాని రామకోటయ్య మంచి లిటిగేషన్ లాంటి ప్రశ్న వేశాడు.

'వెళ్ళి ఏంచేస్తారయ్యా!' అని అడిగాడు.

'వాళ్ళకు గట్టిగా బుద్ధిచెబుతాం' అని ఎవరో అన్నారు.

'ఏమని బుద్ధిచెబుతావయ్యా?'

ఆ ప్రశ్నకు సమాధానం ఏమిటని వాళ్ళల్లో వాళ్ళు కొంచెం గట్టిగానే ప్రశ్నించుకున్నారు. గుళ్ళోంచి అప్పుడే యింటికి వస్తున్న రామచంద్రయ్య గారి దగ్గరకు పెద్ద పలిగేషన్లాగా వెళ్ళారు. గట్టిగా ఫిర్యాదు చేశారు. ఆయన ఒక్కక్షణం ఆలోచించి,

'పట్టణానికి వెళ్ళే బండీ వుందా?' అని అడిగారు

'ఈపూట కూడా లేదు' అని రామకోటయ్య సమాధానం చెప్పాడు

'సరే నేను రేపు పట్టణంవెళ్ళి కనుక్కు వస్తాను మీరంతా యిళ్ళకు వెళ్ళండి' అని రామచంద్రయ్య గారు అని అన్నారు.

'మేముకూడా మీ వెంట వస్తాము.'

మీ అందరి తరఫున నేను వెళ్ళివస్తాను.

నిజమే ఆయన అందరికంటే పెద్దవాడు ఆయన వెళ్ళడమే మంచిది అని వాళ్ళల్లో వాళ్ళు సమాధాన పడ్డారు. ఎవరి యిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు.

రాత్రి తొమ్మిదిగంటలకు రామచంద్రయ్య గారు మా యింటికి వచ్చారు.

'రేపు పట్నం వెళ్ళిరా' అని నాతో అన్నారు.

అక్కడకు వెళ్ళి నన్నేం చెయ్యమంటారు!

ఇల్లు మార్చమని ధర్మయ్యతో చెప్పు.

వింటాడా?

రామకోటయ్య నోట్లో నువ్వు గింజ దాగదు. ఊళ్ళో జనం జనం పట్టణానికి పోయినప్పుడు వాళ్ళ యింటిమీద పడి యాగీ చేస్తారు

మరి ఊళ్ళో వాళ్ళ మాట?

పట్టణం వెళ్ళితే నీకే తెలుస్తుంది.

పెద్దలు మీరు వెడితేనే సబబేమో

మీరు వెడితే మునసబు నాయుడికి కష్టం వేయవచ్చు.

మరి నేను వెడితేనో?

నేను సర్దుకుని వస్తానుగా.

సరే

తెల్లవారుఝాము రైల్లో బయలుదేరి పట్టణం వెళ్ళాను. రామకోటయ్య చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం ఊళ్ళో మోతుబరులుండే పేటకు వెళ్ళాను. ఆ ఇల్లు కనుక్కున్నాను. అది మునసబు నాయుడు కొడుకు మహోదార గిరి భవనం. 'ధర్మయ్యా' అంటూ రెండు సార్లు తలుపు కొట్టాను. తలుపు తెరుచుకొంది. నేను అల్లాగే నిలబడిపోయాను.

గుమ్మంలో బుచ్చయ్య నిలబడి వున్నాడు.

నా మనస్సుకు 'ఛీ!' అనిపించింది గిరుక్కున వెనక్కి తిరగాను.

'చినబాబు' అంటూ బుచ్చయ్య పిలిచాడు.

ఎవరని? అంటూ ధర్మయ్య కంఠం వినిపించింది.

'ఇక్కడ మంచి వడివడిగా పారిపోవాలి??' అని అనిపించింది

మళ్ళీ మరోక్షణంలో నేను వచ్చింది. పారిపోవటానికి కాదు. ధర్మయ్యకు గట్టిగా బుద్ధి చెప్పడానికి వచ్చాను.

ముందుకు సాగిన పాదం ఆగింది. వెనక్కి తిరిగి యింట్లోకి వెళ్ళాను. ఇన్ని మాసాల తరువాత మళ్ళీ ధర్మయ్య ముఖం వంక చూశాను. ఎవరెన్ని మాటలు అన్నా ఒక్క మాటుమాత్రం నిజం. ధర్మయ్య మా అందరికంటే అందమైనవాడు. వాడిబుద్ధులు అంత అందంగాను వుంటే మాకీ తిప్పలే వుండేవి కాదు.

'ఏం చిన్నబాబు చాలా కాలానికి కనబడ్డావు' అంటూ ధర్మయ్య ఎంతో ఆప్యాయంగా పలకరించాడు.

'రావో చిన బాబు' అంటూ బుచ్చయ్య ఆహ్వానించాడు. మరుక్షణంలో లోపలనుంచి గాజుల చప్పుడు వినిపించింది,

'మన చినబాబు గారే. రా' అని బుచ్చయ్య అన్నాడు.

మాలక్ష్మి ముందుకు రాబోయింది కాని, సిగ్గు వేసిందో ఏమో అంతలోనే తలుపు చాటునే నిలబడింది.

నేనే మాలక్ష్మి సిగ్గెందుకు అని అన్నాను. సిగ్గుపడుతూనే వచ్చి నిలబడింది.

'కులాసాగా ఉన్నావా' అని అడిగాను.

'రామచంద్రయ్యబాబు గారు బాగున్నారా? అని లేరు అడిగింది.

బాగున్నారు మిమ్మల్నందర్ని చూసి రమ్మన్నారు.

'ఆయన చెప్పకపోతే రావా చినబాబు' అని ధర్మయ్య అడిగాడు.

'ఎక్కడున్నారో తెలిస్తే ఎందుకు రాను?'

'చిన్నబాబు అంతవాంటివాడు కాదు' అని మాలక్ష్మి అన్నది.

'నేను వెళతానని లేవాను'

అదేమిటి చినబాబు భోజనం చెయ్యకుండా వెళ్ళడానికి వీలులేదు

నేను మొహమాటపడ్డాను.

'మా భోజనం పెట్టింతే హోటలు నుంచి క్యారియరు తెప్పించుతాను.'

'కాదులే ధర్మయ్యా నాకు వూళ్లో పని వుంది.'

పనుంటె మాత్రం భోజనం చెయ్యవా యేమిటి? ఆ భోజనం మాయింట్లోనే చెయ్యి.

అయితే యీ లోపల పని చూసుకుని వస్తాను.

బుచ్చయ్య కూడా నీతో వస్తాడు.

పాడిపోను లేవయ్యా.

పారిపోదలచుకుంటె యిల్లా వచ్చేవాడినే కాదుగా? బుచ్చయ్యకు బజారులో పని వుంటే.

బుచ్చయ్య నేను బజారు వెంబడి నడవటం మొదలు పెట్టాం. సంభాషణ ఎల్లా మొదలు పెట్టాలో అర్థం కాక నేను మౌనంగానే నడక సాగించాను.

'ధర్మయ్య చాలా మంచివాడు' అని బుచ్చయ్య అన్నాడు. నేనేం మాట్లాడలేదు. కాని పిడుగు పడ్డంత నిశ్శబ్దం నా మనస్సుని ఆవరించింది. ఎందుకనో అర్థం కాలేదు కాని బుచ్చయ్యమీద వల్లమాలిన కోపం వచ్చింది.

'నోరు మూసుకోరా' అని అన్నాను.

బుచ్చయ్య నావంక చూచి బిగ్గరగా నవ్వాడు.

'సిగ్గులేకపోతే సరి' అని అన్నాను.

బుచ్చయ్య నవ్వుతూనే 'మాలక్ష్మి మీద ఎంత దయ నీకు చినబాబు' అని అన్నాడు.

'ఛీ!' అని అన్నాను.

'మరి అయితే యింత దూరం ఎందుకు వచ్చావు?'

రామచంద్రయ్యగారు వెళ్ళి గమ్మన్నారు.

ఆయనొకడు తనే ప్రెసిడెంటు అనుకుంటాడు.

బుచ్చయ్యా మతిపోయిందా

మన వూళ్లో మతెవడికుంది?

మిగతా వాళ్ల విషయం ఎల్లావున్నా ఒక్క విషయం మాత్రం ఖాయం. బుచ్చయ్యను పిచ్చి ఆసుపత్రిలో తప్పక చేర్చాలి. వీలుంటె యీ పూటే ఆ యేర్పాటు చేయించాలి.

'నిజమే' అని నేను అన్నాను.

అయినా మా వూరు మాలక్ష్మి వూరూ మీ అందరికి ఎందుకు?

యేమిటిరా నువ్వనేది?

ప్రతివాడికి యిదో పనైంది. ఆ సచ్చినోడు రామకోటయ్య చేసినపని యిది.

యేం చేశాడురా?

వూళ్లో వాళ్ళందరినీ మా యింటి మీదకు తోలుతున్నాడు. మొన్న యీ వూరు వచ్చాడా? మన వూరువాడుకదా అని మాలక్ష్మి యింటికి గమ్మని పిలుస్తే వచ్చి, పేకదా కాఫల హారం మెక్కి, మమ్మల్నందర్ని అష్టమైనూతిలు కూసి పోయాడు. అది నాసొస్తవ వల వలా ఏడ్చింది. ఈ సారి యీ ఛాయలకు గమ్మను నిలువునా చీరేస్తాను.

బుచ్చయ్య(బాగా నేనెన్నడూ మాడలేదు. వాడి ధోరణి మాస్తే ట్టణం వచ్చిన మిదా అలవాటు చేసుకున్నాడేమో అని అనుమానం వేసింది. బుచ్చయ్య! మాలక్ష్మి!! ధర్మయ్య యీ మూడు పేర్లు గందరగోళంగా నా మనస్సులో పరుగెత్తాయి.

మనస్సులో మసలిన మాట ఒకటే. బుచ్చయ్యను మనం ఎంత తప్పుగా అర్థం చేసుకున్నాం.

మట్టిబెడ్డను మాణిక్యమనుకుని మోస పోయాము. బుచ్చయ్య అన్నమాట నిజమే. మాలక్ష్మి వూరు నాకెందుకు? అది ఎల్లా పోతే నాకేం? బుద్ధిలేనివాడిని కాబట్టే పని చెరుపుకుని యిల్లా వచ్చాను.

మళ్లీ ధర్మయ్య యింటికి దేనికి సరాసరి మావూరికే వెళ్లిపోతా... అసలు విషయం తెలుసుకోకుండా వెడితే వూళ్లో వాళ్లు కాదులని పొడిచినట్టు పోదువరా? రామచంద్రయ్య గారి చిన్నబుచ్చుకోరా?

బజారులో అటూ యిటూ తిరిగి అరగంట వ్యర్థంచేసి, రెండు మూడు అనవసరమైన వస్తువులు కొనుక్కుని ధర్మయ్య యింటికి తిరిగి వెళ్లాను.

హోటలునుంచి వచ్చిన క్యారియరు నా కోసం సిద్ధంగా వుంది. రెండు మెతుకులు కొరికి భోజనం అయిందనిపించి మావూరుకు ప్రయాణమయ్యాను.

'చినబాబు ఒక్కమాట' అని ధర్మయ్య అన్నాడు.

'ఏమిటి ధర్మయ్యా'

'ఈసారి రాములవారి కళ్యాణం మన గుడిలో బుచ్చయ్య, మాలక్ష్మి చేద్దామను కుంటున్నారు'

మరి

వాళ్లు యీ వూళ్లోనే పెళ్లిచేసుకున్నారు

నిజం!

నిజం చినబాబు

మరి నువ్వు?

నిక్షేపంలాగా వున్నాను.

ఏం జరిగిందో చెప్పు ధర్మయ్య

తెలిసిన వాళ్లని అడుగు

ఏ విషయం!

మాలక్ష్మి విషయం నా విషయం

నాకు యీసారి గట్టిగా కోపం వచ్చింది.

'దానికి సిగ్గులేదు నీకు ఎగ్గులేదు. ఇంతకంటె క్రొత్త విషయం యేముంది!

చినబాబు!

ధర్మయ్యా నువ్వు రౌడీ వైతే నీకంటె పెద్ద రౌడీని నేను.'

'చినబాబు' అంటూ మాలక్ష్మి గొంతుక వినిపించింది. నేను గిరుక్కున వెనక్కి తిరిగాను 'పిలవకుండా వచ్చినా నీకు పిలిచినంత మర్యాద చేశాం. ఎందుకాయనమీదకు పోట్లాటకు వస్తావు!'

మంచులాగా నా కోపం హరించుకు పోయింది.

'మీరు మీన యేం అఘోరించినా నాకేం అక్కర్లేదు. మిమ్మల్ని యీ యిల్లు మార్చమని రామచంద్రయ్యగారు చెప్ప మన్నారు. వూళ్లో వాళ్ళంతా మీయింటి మీదకు వచ్చి యాగి చేస్తారు'

'మా యిష్టం వచ్చిన చోట వుంటాం' అని మాలక్ష్మి అన్నది

ఇల్లు మారుస్తామలే చినబాబు' అని ధర్మయ్య అన్నాడు

నేను వడివడిగా అంగలు వేసుకుంటూ స్టేషను బయలుదేరాను

మావూరు తిరిగిరాగానే రామచంద్రయ్య గారి యింటికి వెళ్ళేను ఆగాగ, మునసబు నాయుడు కలిసి మాట్లాడుకుంటున్నారు. పూస గుచ్చినట్టు అంతా వివరంగా చెప్పాను. రామచంద్రయ్య గారు యేం మాట్లాడలేదు. మునసబు నాయుడి ముఖంలో మందహాసం కనిపించింది. యేదో కొండంత బరువు తీరి నట్టు తేలిక పడ్డాను.

'దానికేం వుంది అలాగే చేయిద్దాం వాళ్లు కళ్యాణంచెస్తే దివ్యంగా వుంటుంది' అని మునసబు నాయుడు అనగానే రామచంద్రయ్య గారు నవ్వి.

'వాళ్ళ యిద్దరికి రాజీ ఎప్పుడు కుదిరిందో! అని అడిగాడు.

'చినబాబు మావాడు ఎల్లా వున్నాడు' అని యింతసేపటికి మునసబు అడిగాడు.

'దివ్యంగా వున్నాడు.'

ఇంటికి వస్తానని అన్నాడా!

'ఆ ప్రసక్తే రాలేదు'

పట్నం నుంచి అందెయ్యనాయుడు కూతురని యిస్తామని వచ్చారు.

నేనేం మాట్లాడలేదు.

'బుచ్చయ్య విషయంలో' అంటూ రామ చంద్రయ్యగారు ఎదో చెప్పబోయారు.

'వాడికి మతిపోయినమాట ఖాయం.' అని నేను కోపంగా అన్నాను.

'నీకు అర్థం కాదులే రామం ... బుచ్చయ్య యోగిలాంటి మనిషి.'

ఇహ వాళ్లతో మాట్లాడటం కాని అక్కడ నిలవటం కాని అనవసరమనిపించింది. సరా సరి గుడికి వెళ్లాను. ఈ చిక్కు సమస్యకు పరిష్కారం తెలియాలి. ఊళ్లో అందరి అవ గాహనమైన విషయం నాకు మాత్రం ఎందుకు అర్థం కావటం లేదు?

ధర్మయ్య మంచివాడు.

బుచ్చయ్య మహా యోగి.

మాలక్ష్మి మహా యిల్లాలు.

నేను ఎవరిని?

అజ్ఞానిని, అవివేకిని.

ఈ సింహావలోకనం యీ ఆత్మ పరీక్ష ఎంత సేపు జరిగేదో నాకు తెలియదు. నా ఆలో చనలకు అంతరాయం కలిగిస్తూ ఒక మెల్లని, తియ్యగా, నన్ను.

'యేమండి?' అంటూ పిలిచింది.

ఆ కంఠం వినిపిస్తే నా మనస్సులో చింతలు, చికాకులు దూరంగా తొలగిపోయి వెన్నెల జడివాన వెల్లివిరుస్తుంది. మనసున మల్లెలు మందహాసం చేస్తాయి.

రామచంద్రయ్యగారి ఎకైక పుత్రిక జానకి నాకుఅతిసాన్నిహిత్యంలో సాక్షాత్కరించింది. ఇంకొకసారి, యింకొకవేళ అయితే ఆ చిన్నారి పిలుపువింటే నన్ను నేనే మైమరచి యీ లోకాన్నే మరిచిపోయేవాడిని ఆనందం అవధులు దాటేది. కారణం మా యిద్దరి మాటా ఒకటే మనస్సు ఒకటే!!

కాని యీ రోజు మనస్సు మనస్సులో లేదు.

'మా లక్ష్మి ఎల్లా వుంది? అని జానకి అడిగింది.

నేనేం మాట్లాడలేదు.

ఆ కసాయి పంచను ఎల్లా బ్రతుకుతుందో?

'చాలా సుఖంగా'

'నేను నమ్మను!'

'చూచి వచ్చిన వాడిని నేను'

కళ్ళకు కనబడేదంతా నమ్మలేం

నిజమే...

ఎవరిమీద యీ కోపం అని జానకి అడిగింది.

నీమీదనే

ఎందుకనో

నాకున్న అజ్ఞానంమీద...

ఈ విషయం మొగవాళ్ళకు అర్థం కాలేదు. ఆడదాన్ని కాబట్టి యిట్టే అర్థమయింది.

ఏమిటది?

'వరిశం చెడ్డా ఫలం దక్కాలని మాలక్ష్మి యీ పని చేసింది'

మా లక్ష్మి బుచ్చయ్యని పెళ్ళిచేసుకుంది

బుచ్చయ్యనా? ఎల్లా ఒప్పుకున్నాడు.

ఒప్పుకోవడమే కాదు. ధర్మయ్య మంచి తనాన్ని వెయ్యినోళ్ళ పొగుడుతున్నాడు.

ఆశ్చర్య పడటం యీసారి జానకి వంతు పోనీలే పీడ విరగడయింది.

ఎక్కడా? వాళ్ళువచ్చి మన గుళ్ళో రామకళ్యాణం చేస్తారట.

ఎప్పుడు?

శ్రీరామ నవమికి

నాన్న గారు ఒప్పుకున్నారా?

సంబర పడుతున్నారు.

జానకి ఏం మాట్లాడలేదు స్తంభం దగ్గరగా వెళ్ళి నిలబడింది. నావంక చూడలేదు నేను దగ్గరకువెళ్ళి 'జానకి!' అని పిలిచాను.

జానకి ఏం మాట్లాడలేదు ముఖం రెండు చేతుల్లో కప్పుకుంది జానకిని దగ్గరగా తీసు కుంటూ.

'కన్నీళ్ళు దేనికి పిచ్చిపిల్లా' అని అన్నాను.

కళ్యాణం మనం చేస్తామని ఎంతో అను కున్నాను.

నిజమే రామకళ్యాణం యీ సంవత్సరం మేము యిద్దరం కలిసి చెయ్యాలని మా వివాహా నికి పూర్వమే నిర్ణయించుకున్నాం. వివా హం జరిగిన తరువాత పసుపు బట్టలతో ఆల యానికి విచ్చేసి స్వామివారి సన్నిధిలో నిల బడ్డప్పుడుకూడా మాయిద్దరి మనస్సులో మస లిన మాటుకూడా యిదే.

'స్వామీ నీదయవల్ల మా ప్రేమ ఫలించి మా వివాహము జరిగింది లోకకళ్యాణంకోసం నీ వివాహం మేము జరిపించుతాం మాకు ఆ వరం ప్రసాదించు' అని మొక్కుకున్నాం. ఆనాడు మా మనస్సు ఎంత ఆనందంతో నిండిపోయింది!! ఎన్ని పెన్నిధులు మాకు లభ్యమైనట్టు సంబర పడ్డాం.

కాని ఆస్వామివారికే. ఒక మతిమాలిన వాడు ఒక చెడిపోయిన ఆడదని కలసి భార్యా భర్తలం అని చెప్పుకుంటూ తన భార్యకు వివాహం కాకపూర్వం, చెరచడానికి ప్రయ త్నం చేసిన రౌడి పంచనే చేరివాడి ఎంగిలి మెతుకులతో తృప్తిపడే, ఒక పరమ నీచాతి నీచుడు మా స్వామివారికి కళ్యాణం చెయ్య డమా? ఇది నా కంఠంలో ప్రాణం ఉండగా జరగదు. ఈ అకార్యాన్ని సర్వవిధాలా ప్రతి ఘటిస్తాను.

సరాసరి ఊళ్ళోకి వెళ్ళాను. నలుగురిలో జరిగిన సంగతి అంతా చెప్పాను. అన్ని విషయాలలోను ఏకీభవించని మా ఊళ్ళో జనం యీ విషయంలో మాత్రం తల వూపారు.

బుచ్చయ్య విషయం మాకు అనవసరం. మాలక్ష్మి చెడిపోయిన మనిషి అని మన గుళ్ళో రామకళ్యాణం చెయ్యడానికి ఏ మాత్రం వీల్లేదు.

ఈ నిర్ణయం తెలియజేయవలసిన బాధ్యత నాకే వప్పజెప్పారు. ఇంటికి తిరిగి వచ్చాను. మనస్సు ఎందుకో చిన్నబోయింది. రామ చంద్రయ్యగారిని పలుకరిద్దామని వెళ్ళాను.

ఆయన నాతో సుభావంగా వున్నారు, ఆయన్ని పలుకరించడానికి సాహసం చాల లేదు

ఆయన నా మీద కోపం వచ్చింది. ఎందుకని? ఏమో!

చెదిరిన మనస్సుతో మునసబు నాయుడు యింటికి వెళ్ళాను. ఆయన కూడా దిగులుగా కూర్చొని వున్నాడు.

ఆయన కూడా నా వంక ఏం మాట్లాడకుండా క్షణం పరకాయించి చూశాడు.

'చినబాబు నేవు పట్టణం వెడుతున్నావా' అని అడిగాడు.

నేనేం సమాధానం చెప్పలేదు.

ఆయన కుర్చీలోంచి లేచి అటూ యిటూ పచార్లు చెయ్యడం మొదలు పెట్టాడు. ఆయన అదో చెబుదామని ఒకటి రెండుసార్లు ప్రయత్నం చేశాడు. క్షణం సందేహించాడు. రక్తం తటపటాయించాడు

'చినబాబు ఒకమాట చెప్పనా!' అని అన్నాడు

చెప్పండి.

నాకు కొండంత భారం తీరినట్టు అనిపించింది. వూరికి పెద్ద అధికారి. అందరికన్నా ఎక్కువైన మనిషి. ఆయన మాటను ఎవరూ కాదనలేరు

'అంతకన్న ఏం కావాలి?' అని నేను అన్నారు,

మునసబు నాయుడు మరునాడు తెల్లవారు ఝామున బయలుదేరి పట్టణం వెళ్ళాడు. వెళ్ళిన మనిషి వారం రోజులైనా తిరిగి రాలేదు. వూళ్ళో జనమంతా నామీద విరుచుకుపడ్డారు. నేనే వెళ్ళివుంటే యీ అనర్థం జరిగి వుండేది కాదని నన్ను దుయ్యబట్టుకున్నారు.

పంచాయితీ ప్రెసిడెంటుని కాబట్టి మునసబుని వెతికి పట్టుకుని యీ వూరు తీసుకువచ్చే బాధ్యత నాదే అని అన్నారు. మరునాడు సాయంకాలంలోపున మునసబు నాయుడు యింటికి తిరిగి వాలని గడువు పెట్టారు.

సాయంకాలందాకా ఆయనకోసం ఎదురు చూడవలసిన అవుసరం లేకపోయింది. మధ్యాహ్నం టపాలో ఉత్తరం వచ్చింది రాగానే జానకికి చూపించాను.

చదివి కళ్ళనీళ్ళు పెట్టుకుంది 'ఎంత మంచి వాడు' అని అన్నది.

ఆ ఉత్తరం చదివి రామచంద్రయ్యగారు 'ఎంత మోసపోయాం' అని అన్నాడు.

నన్ను దుయ్యబట్టుకున్న నలుగురు పెద్దలకు ఆ ఉత్తరం చూపించాను. వాళ్ళు ముక్కు మీద వేలువేసుకున్నారు.

మొత్తం జనాభా పట్టణం తరలివెళ్ళి బుచ్చయ్యనూ మాలక్ష్మిని రామకళ్యాణం చెయ్యడానికి ఆహ్వానించాం.

శ్రీరామనవమి వచ్చింది. రామకళ్యాణం కోసం బుచ్చయ్య దంపతుల మాలక్ష్మి, తిరిగి వచ్చారు. వాళ్ళకు లభించిన స్వాగతం ఏ మహానాయకుడికి కూడా లభించలేదు. ధర్మయ్య రాలేదు. ఎందుకు రాలేదేమని ఎవ్వరూ అడగలేదు. నేను జానకి రామకళ్యాణం చూడటానికి వెళ్ళాం మంత్రపుష్పం సమయంలో డబ్బుల కోసమని చెయ్యి పెట్టాను. ఏదో కాగితం కనిపించింది. తీసి చదవటం మొదలు పెట్టాను. అది మునసబు నాయుడి ఉత్తరం.

చినబాబు

ఈ ఉత్తరం నీకు చేరేసరికి నేను మీ ఊరికి చాలా దూరంలో వుంటాను. మన గ్రామం తిరిగి రాకూడదనే నిర్ణయానికి వచ్చాను. ధర్మయ్య, బుచ్చయ్య మాలక్ష్మి నిష్కారణంగా నామీద మోపుతారనే భయంతో యీ నిర్ణయానికి వచ్చాను. చేసిన తప్పు ఒప్పుకుని తలఎత్తుకుని తిరగగల శక్తి నాకు లేదు. ఆనాడు గుడివగ్గర తోటలో, బొగడ పువ్వులు ఏరుకోవడానికి వచ్చిన మాలక్ష్మిని పాపపు చూపు చూసినవాడిని నేనే. తన తండ్రి లాంటివాడిని యిటువంటి నీచానికి ఒడికట్టా నని అది సగ్గోలు పడిపోయి పిచ్చిదానిలాగా పారిపోయింది... నా మాటనమ్ము చినబాబు! మాలక్ష్మికి ఏ మచ్చాలేదు. నా కడుపున పుట్టినవాడే నా గౌరవం కాపాడటం కోసమని నింద తనమీద మోపుకుని పరారి అయ్యాడు. గొల్లు పంపించి వేసింది. గడ్డివాములు తగలపెట్టింది నేనే... ధర్మయ్య ఏం చేశాడో, ఎల్లా నచ్చచెప్పాడో కాని బుచ్చయ్య మనస్సు కుదుట పరిచాడు. మాలక్ష్మి బ్రతుకు బండలు కాకుండా కాపాడాడు. హిరణ్యకశిపుడి కొడుకున ఎప్పుడూ ప్రహ్లాదుడే పుడతాడు. మా యింట్లోనూ అంతే. నన్ను క్షమించి, దూషించి మీ మనస్సులు పాడుచేసుకోకండి... నన్ను మరిచిపోండి.

మాలక్ష్మిని బుచ్చయ్య మామూలు మనుష్యలలాగా బ్రతకనివ్వండి ఇదే ఆఖరి కోరిక ప్రార్థన. సెలవు.

సంగయ్య

---


అతి త్వరలో విడుదల

రాగరేఖలు

కథా సంపుటి

సంకలనం:

కె. ఆర్. కె. మోహన్

ప్రతులకు:

శ్రీ రేఖ పబ్లికేషన్స్

మచిలీపట్టణం.